# గొర్రెలు

**మూలవాక్యము:- యోహాను 10:27** నా గొర్రెలు నా స్వరము వినును, నేను వాటి నెరుగుదును, అవి నన్ను వెంబడించును.

ఈ రోజు మన ధ్యాన అంశము "గొర్రెలు"

**గొర్రెలు:-** గొర్రెలు పెంపుడు జంతువులు వీటిని మాంసము కొరకు, ఉన్ని కొరకు పెంచుతారు. మన రాష్ట్రంలో, మన చుట్టు ప్రక్కల రాష్ట్రాలలో అయితే మాంసం కొరకు పెంచుతారు, ఇతర రాష్ట్రాలు, యూరప్ దేశాలలో అయితే ఉన్ని కోసం పెంచుతారు. గొర్రెలు ఎక్కువగా యూరప్, మధ్య ఆసియా దేశాలలో ఉంటాయి.

గొర్రెలు మందలు మందలుగా ఉంటాయి. మిగతా జంతువులతో పోలిస్తే వీటిని కావలి కాయడానికి కాపరి ముందుగా ఉండి నడిపిస్తాడు. గొర్రెలలో మగగొర్రెను "పొట్టేలు" అని ఆడగొర్రెను Eve అంటారు. పొట్టేలుకు కొమ్ములు ఉంటాయి. Eve కి కొమ్ములు ఉండవు. గొర్రెలలో వినికిడి స్వభావం ఎక్కువగా ఉంటుంది.

పరిశుద్ధ గ్రంథంలో మనం గమనించనట్లయితే,

**ఆది 4:2,3,4** తరువాత ఆమె అతని తమ్ముడగు హేబెలును కనెను. హేబెలు గొర్రెల కాపరి; కయీను భూమిని సేద్యపరచువాడు. కొంతకాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. హేబెలు కూడా తన మందలో తొలిచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్యపెట్టెను.

**ఆది 22:7-9** ఇస్సాకు తన తండ్రియైన అబ్రాహాముతో నా తండ్రీ అని పిలిచెను; అందుకతడు ఏమి నా కుమారుడా అనెను. అప్పుడతడు నిప్పును కట్టెలును ఉన్నవి గాని దహనబలికి గొర్రెపిల్ల ఏది అని అడుగగా అబ్రాహాము నా కుమారుడా, దేవుడే దహనబలికి గొర్రెపిల్లను చూచుకొనునని చెప్పెను. ఆలాగు వారిద్దరు కూడి వెళ్లి దేవుడు అతనితో చెప్పిన చోటికి వచ్చినప్పుడు అబ్రాహాము అక్కడ బలిపీఠమును కట్టి కట్టెలు చక్కగా పేర్చి తన కుమారుడగు ఇస్సాకును బంధించి ఆ పీఠము పైనున్న కట్టెల మీద ఉంచెను.

పై రెండు వచనాలు మనం గమనిస్తే గొర్రెలను దహనబలికి, అర్పణకు, ప్రతిష్ట అర్పణలకు గొర్రెలను ఉపయోగిస్తున్నట్లు చూస్తున్నాం. అంతేకాదు ఇశ్రాయేలీయులను ఎక్కువగా గొర్రెల కాపరులుగా చూస్తున్నాం. పరిశుద్ధ గ్రంథంలో మనుష్యులను గొర్రెలతో పోలుస్తున్నట్లు చూస్తున్నాం.

**కీర్త 79:13** అప్పుడు నీ ప్రజలమును, నీ మంద గొర్రెలమునైన మేము సదాకాలము నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదము తరతరముల వరకు నీ కీర్తిని ప్రచురపరచెదము.

పై వచనములో ఆసాపు మనుష్యులను గొర్రెలుతో పోలుస్తున్నట్లు చూస్తున్నాం.

**యెహె 34:31** నా గొర్రెలును నేను మేపుచున్న గొర్రెలునగు మీరు మనుష్యులు, నేను మీ దేవుడను; ఇదే ప్రభువైన యెహోవా వాక్కు.

పై వచనములో దేవుడు మనుష్యలను గొర్రెలుతో పోలుస్తున్నట్లు చూస్తున్నాం.

పరిశుద్ధ గ్రంథంలో కొన్ని ప్రాముఖ్యమైన గొర్రెలను చూద్దాం:

**1. తప్పిపోయిన గొర్రెలు:-**

a. **తనకు తానుగా త్రోవతప్పిన గొర్రెలు:- కీర్త 119:176** తప్పిపోయిన గొర్రెవలె నేను త్రోవవిడిచి తిరిగితిని నీ సేవకుని వెదకి పట్టుకొనుము ఎందుకనగా నేను నీ ఆజ్ఞలను మరచువాడను కాను.

పై వచనములో గొఱ్ఱె తనకు తానుగా త్రోవ విడిచి తప్పిపోయినట్లుగా చూస్తున్నాం

Ex :- **లూకా 15:11-13** తప్పిపోయిన కుమారుని వృత్తాంతము.

తప్పిపోయిన కుమారుని వృత్తాంతములో చిన్న కుమారుడు తన యొక్క అజ్ఞానంతో, అవివేకంతో, తండ్రి యొద్ద నుండి తనకు తానుగా తప్పిపోయినట్లు చూస్తున్నాం. ఈ దినములలో అనేకులు సంఘం నుండి త్రోవ తప్పి పోతున్నారు. కారణం అజ్ఞానం, అవివేకం, దురద చెవులు గలవారై ఇతర బోధలకు మళ్ళడం, సంఘంలో క్రమశిక్షణగా ఉండలేకపోవడం, సొంత నిర్ణయాలు.

**b. కాపరులు తప్పించిన గొఱ్ఱెలు:- యిర్మీ 50:6** నా ప్రజలు త్రోవతప్పిన గొఱ్ఱెలుగా ఉన్నారు వారి కాపరులు కొండల మీదికి వారిని తోలుకొనిపోయి వారిని త్రోవ తప్పించిరి జనులు కొండ కొండకు వెళ్లుచు తాము దిగవలసిన చోటు మరచిపోయిరి.

Ex :- **2సమూ:-11:1-17**

ఈ వృత్తాంతం మనం గమనించినట్లయితే దావీదు చేసిన పాపమును కప్పి పుచ్చుడం కోసం మంచి సైనికుడును చంపినట్లుగా చూస్తున్నాం.

ఈ చివరి దినములలో సంఘంలోని గొఱ్ఱెలును కాపరులు తమ స్వలాభము కోసం, ఈర్ష్య, ద్వేషాలతో త్రోవ తప్పిస్తున్నారు.

**2. చెదరిపోయిన గొఱ్ఱెలు:-**

**యిర్మీ 50:17** ఇశ్రాయేలు వారు చెదరిపోయిన గొఱ్ఱెలు సింహములు వారిని తొలగగొట్టెను మొదటి అష్షూరు రాజు వారిని భక్షించెను. కడపట బబులోను రాజైన యీ నెబుకద్రెజరు వారి యెముకలను నలుగగొట్టుచున్నాడు.

పై వచనం ఇశ్రాయేలు ప్రజలు ఏలాగు చెదరగొట్టబడ్డారు అన్న అంశమును తెలియపరుస్తుంది.

Ex :- మణిపూర్‌లో ఈ మధ్యకాలంలో జరిగిన సంఘటనలు వల్ల అక్కడ ఉన్నటువంటి క్రైస్తవులు చెదరిపోయినట్లు చూస్తున్నాం.

ఇటువంటి సంఘటనలును బట్టి ఈ దినములు అంత్య దినములు అని గుర్తెరుగుదాం.

**యెహె 34:5** కాబట్టి కాపరులు లేకయే అవి చెదరిపోయెను, చెదరిపోయి సకల అడవి మృగములకు ఆహార మాయెను.

సరియైన కాపరి లేకపోవడం వలన గొఱ్ఱెలు చెదరిపోతున్నాయి, నశించిపోతున్నాయి. అందుకే ప్రభువు చెబుతున్నాడు.

**మత్త 10:6** ఇశ్రాయేలు వంశంలోని నశించిన గొఱ్ఱెల యొద్దకే వెళ్లుడి.

గొఱ్ఱెలు చెదరిపోవడం, నశించిపోవడం, త్రోవ తప్పించబడటం ఇవన్ని సరియైన కాపరి లేకపోవడం వలన జరుగు తుంది. కాబట్టి గొఱ్ఱెలు (ప్రజలు) సరియైన కాపరి క్రింద ఉండాలి. ఆ కాపరి ఎలా ఉండాలంటే పరిశుద్ధ గ్రంథం చెబుతుంది.

**యెహె 34:16** తప్పిపోయిన దానిని నేను వెదకుదును,

తోలివేసిన దానిని మరల తోలుకొని తోలుకొని వచ్చెదను,

గాయపడిన దానికి కట్టు కట్టుదును,

దుర్భలముగా ఉన్న దానిని బలపరచుదును;

అయితే క్రొవ్విన వాటికిని బలము గల వాటికిని శిక్షయను మేత పెట్టి లయపరచెదను.

**యోహా 10:11** నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని; మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును.

పై రెండు సందర్భములలో దేవుడే స్వయంగా నేనే మంచి కాపరి అని చెబుతున్నాడు. ఇటువంటి కాపరి తనంలో గొఱ్ఱెలు (మనము) ఉంటే 23 వ దావీదు వున్న అన్నిటిని (ఆశీర్వాదములును) మనం కలిగి ఉండవచ్చు. మరియు పొందుకోవచ్చు.

**ముగింపు:–** ఈ సమయంలో మనకు రెండు దారులు

1. త్రోవను తప్పించే కాపరులను ఎన్నుకోవడం.
2. నీ కోసం ప్రాణం పెట్టిన నిజమైన కాపరిని ఎన్నుకోవడం.

త్రోవను తప్పించే కాపరిని నీవు ఎన్నుకుంటే నీవు మృగములకు ఆహారంగా మిగిలిపోతావు, మరణం తథ్యం.
అయితే నీ కోసం ప్రాణం పెట్టిన కాపరి నీ కొరకు ఎదురుచూస్తు ఉన్నాడు, నీ కోసం చేతులు చాచి ఎదురు చూస్తు ఉన్నాడు, తలుపు వద్ద చేరి నిన్ను పిలుస్తున్నాడు.

నీవు ఆయన గొఱ్ఱె అయితే ఆయన స్వరం నీవు వింటావు. అందుకే

**యోహా 10:27** నా గొఱ్ఱెలు నా స్వరము వినును.

ఆయన స్వరం విని ఆయన చెంతకు చేరితే నీకు నిత్యజీవం దయ చేస్తాడు.

**కీర్త 23:6** నేను బ్రతుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను.

అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి దయ చేయును గాక!

ఆమేన్! ఆమేన్! ఆమేన్!